


ఆలేరు ప్రజా ఆశీర్వాద సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, పక్కన బీఆర్ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, వేదికపై మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్య గౌడ్, నాయకులు



వేదికపై బీఆర్ఎస్ నాయకులతో కలిసి ధూంధాం పాటలకు స్టెప్పులు వేసి ఉత్సాహం నింపిన డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

# ఆలేరు సభ అదుర్స్

## సీఎం కేసీఆర్ మీటింగ్‌కు తరలివచ్చిన జనం

## బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద గ్రాండ్ సక్సెస్



**80 వేల మంది దాకా సభకు హాజరు**

**ఆకట్టుకున్న సీఎం కేసీఆర్ ప్రసంగం**

**బీఆర్ఎస్ శ్రేణుల్లో మరింత ఉత్సాహం**

జై బీఆర్ఎస్.. జయహో ఆలేరు అంటూ ఆలేరు నియోజకవర్గ ప్రజానీకం కదంతొక్కారు. నింగిని తాకే అభిమానం, నూతనోత్సాహంతో గులాబీ దండు కదిలింది. భారీగా తరలివచ్చిన జనంతో ఆలేరు ప్రజా ఆశీర్వాద సభ గ్రాండ్ సక్సెస్ అయ్యింది. దాంతో బీఆర్ఎస్ కార్యకర్తల్లో రెట్టింపు ఉత్సాహం కనిపించింది. ముఖ్యమంత్రి కేసీఆర్ తనదైన శైలిలో కాంగ్రెస్‌పై విరుచుకుపడటం, ఆలేరుకు వరాలు కురిపించడంతో సభా ప్రాంగణమంతా జై తెలంగాణ, జై కేసీఆర్, జై సునీతమ్మ అంటూ నినాదాలు, కేరింతలతో మార్మోగింది.

– యాదగిరిగుట్ట, అక్టోబర్ 29

### ఆలేరు గులాబీమయం

ప్రజా ఆశీర్వాద సభతో ఆలేరు పట్టణం గులాబీమయంగా మారింది. ఎటుచూసినా సీఎం కేసీఆర్, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి కటౌట్లు దర్శనమిచ్చాయి. అడుగడుగునా బీఆర్ఎస్ జెండాలు, కారు గుర్తులు, ఫ్లెక్సీలు కనిపించాయి. సభలో ఏర్పాటు చేసిన భారీ కటౌట్లు ఆకట్టుకున్నాయి. గులాబీ టోపీలు, కండువాలతో జనం తరలివచ్చారు. దాంతో ఆ ప్రాంతమంతా గులాబీ వనంలా మారింది.

### బైక్ ర్యాలీలతో ఘన స్వాగతం

సీఎం కేసీఆర్ సభకు యువత కదం తొక్కింది. అన్ని మండలాల నుంచి బైక్‌లతో తరలివచ్చారు. అక్కడక్కడ బైక్ ర్యాలీలు నిర్వహించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహన్ని నింపారు. మండలాలు, పట్టణాలు, గ్రామాల ఇన్‌చార్జిలు జనాన్ని సమీకరించడంలో విజయవంతమయ్యారు.






సభలో సీఎం కేసీఆర్ ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న యువత



సీఎం కేసీఆర్ ప్రసంగానికి స్పందిస్తూ జై కొడుతున్న జనం

### అలరించిన కళాకారుల ఆటాపాట

సభలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ధూంధాం పాటలు ఉర్రూతలూగించాయి. ప్రముఖ జానపద గాయకుడు ఏపూరి సోమన్న, సింగర్ యాట కవిత బృందం ఆటపాటలకు అంతా ముగ్ధులయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలపై కళాకారులు పాటలు పాడుతూ అలరింపజేశారు.

### భారీ పోలీస్ బందోబస్తు

ఆలేరు ప్రజా ఆశీర్వాద సభకు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. డీసీపీ రాజేశ్‌చంద్ర, ఏసీపీ శివరామిరెడ్డి, సీఐ సురేందర్‌రెడ్డి నేతృత్వంలో 750 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. ఒకరోజు ముందుగానే పోలీసులు సభాస్థలిని తమ ఆధీనంలోకి తీసుకొని భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు.

### సీఎం కేసీఆర్ పర్యటన సాగిందిలా..

- సాయంత్రం 4:52 గంటలకు చాపర్‌లో సీఎం కేసీఆర్ ఏరియల్ సర్వే
- సాయంత్రం 4:55 గంటలకు సభా ప్రాంగణం వద్ద చాపర్ దిగిన ముఖ్యమంత్రి
- సాయంత్రం 5:04 గంటలకు వేదికపైకి చేరుకున్న సీఎం కేసీఆర్
- సాయంత్రం 5:11 గంటలకు ప్రసంగం ప్రారంభం
- సాయంత్రం 5:32 గంటలకు ముగిసిన ప్రసంగం
- సాయంత్రం 5:41 గంటలకు చాపర్‌లో హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం



సభలో ఒక భాగం

### దారులన్నీ కేసీఆర్ సభ వైపే..

దారులన్నీ ఆలేరు సభ వైపే సాగాయి. పల్లెలు, పట్టణాలు, మారుమూల తండాల నుంచి చిన్నా, పెద్దా తేడా లేకుండా సీఎం కేసీఆర్ సభకు కనీవిని ఎరుగని రీతిలో జనం తరలివచ్చారు. నియోజకవర్గం నలుమూలల నుంచి రైతులు, మహిళలు, యువకులు, బీఆర్ఎస్ శ్రేణులు, కేసీఆర్ అభిమానులు వేల సంఖ్యలో తరలివచ్చారు. సుమారు 80 వేల మందికి పైగా హాజరైనట్లు తెలుస్తున్నది. సభకు మహిళలు అధికంగా రావడంతోపాటు యువత కేరింతలతో సభా ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొన్నది. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి దిశానిర్దేశంతో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు కార్లు, బైక్‌లు, ట్రాక్టర్లు, డీసీఎం వాహనాల్లో సభకు స్వచ్ఛందంగా తరలివచ్చారు.



సభకు తరలివస్తున్న మహిళలు





సీఎం కేసీఆర్ కటౌట్‌తో బీఆర్ఎస్ కార్యకర్త